జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 16-10-2025 పేజీలు : 11



8

## ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్

-దిగుబడి లోనే కాదు కొనుగోలులోను రికార్డే-ధాన్యం కొనుగోలుకు రూ.23 వేల కోట్లు
-రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి
-హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



కొనుగోలు కేంద్రాలకు చేరుతున్న వరి ధాన్యం

సెంటర్ల వద్ద ఏర్పాట్లు ఊసే లేని వైనం

# ప్రారంభమైన వరి కోతలు

చిగురుమామిడి అక్టోబర్ 15(ప్రజా జ్యోతి)ఃమండలంలో వరి కోతలు ప్రారంభమై,కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం వచ్చిన కనీస ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతో చేతికి వచ్చిన దాన్యం దళారుల పాలవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చిగురుమామిడి మండలంలో గత పది రోజులుగా వరి కోతలు ప్రారంభమైనప్పటికీ అధికారులు ఎక్కడ కూడా కొనుగోలు సెంటర్ల పరిస్థితిపై సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడం,సెంటర్ల వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని పెద్ద ఎత్తున నష్టపోతు దళారులకు విక్రయిస్తున్నారు.

4 లో..





## వాటర్ క్యాన్లో తోక పురుగులు

మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన మినరల్ వాటర్ ప్లాంట్‌లు

స్పందించిన ఫుడ్ ఇన్స్పెక్టర్

మిగతా 4లో...

## రాజన్న ఆలయ అభివృద్దే ప్రధాన ఎజెండా..



-19న వేములవాడకు శృంగేరి పీఠాధిపతి రాక

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మిగతా 4లో...

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

## యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

**ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 15:**
భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతిని స్థానిక ఎన్టిపిసి సమతా గ్రంథాలయంలో సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిస్సైల్ మాన్ మాజీ రాష్ట్రపతీజే అబ్దుల్ కలాం గురించి వివరించారు.ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరం సమీపంలోని ఒక కుగ్రామంలో1931లో జన్మించి, ఈ దేశం గర్వంచే భారతరత్న వంటిఅత్యున్నత పురస్కారాలను ఏపీజే అబ్దుల్ కలాంఅందుకున్నారని తెలిపారు. దేశానికి రాష్ట్రపతి వంటి ఉన్నతస్థాయి పదవిని అలంకరించి, ఆ పదవికే వన్నె తెచ్చారన్నారు. తనపదవీకాలం పూర్తయిన తరువాత కూడా విద్యార్థులకుస్ఫూర్తిదాయకంగా నిలవాలని తపించారని. చివరికి ఆయనవిద్యార్థులకు బోధనలు చేస్తూనే మరణించారంటే, ఆయన జీవితం ఎంత ఉన్నతమైనదో అర్థం చేసుకోవచ్చు అని తెలిపారు అటువంటి గొప్ప వ్యక్తి ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, పేదరికంను తనపట్టుదల, దీక్షతో జయించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్కలాం అని అన్నారు. వీధి దీపాల కింద చదువుకుంటూ, తాను చిన్నతనంలో కన్న కలలను సాకారం చేసుకోవడానికి అహర్నిశలు కష్టపడి తన భవిష్యత్తును అందరికీ ఆదర్శప్రాయంగా మార్చి చూపించిన గొప్ప దార్శినికుడు అని కొనియాడారు. ఉన్నత చదువులతో ఇంజనీర్, శాస్త్రవేత్తగా, భారతదేశంగర్వించే గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేశ రక్షణవ్యవస్థకు ఆధునిక శాస్త్ర సాంకేతికతను ఊతంగా అందించి, మిస్సైల్ మ్యాన్గా కీర్తిని అందుకున్న గొప్ప వ్యక్తి.ప్రపంచ దేశాల సరసన అణ్వస్త్రదేశంగా భారత్ను నిలబెట్టి, ఎటువంటి అంతర్జాతీయ శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గం అని చాటిచెప్పడంలో అబ్దుల్ కలాం కృషి మరువలేనిది.



ఆయనదేశానికి అందించిన సేవలకు రాష్ట్రపతి వంటి అత్యున్నతపదవి ఆయనను అలంకరించింది. రాష్ట్రపతిగా ఆయన దేశంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రపతిగా పదవీకాలం పూర్తి అయిన తరువాత ఒక గురువుగా విద్యార్థులకు జ్ఞానాన్ని అందించారన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి,విజయాన్నిసాధించాలనేసంకల్పాన్నియువతలోపెంపొంది ంచేందుకు ఆయన చేసిన రచనలుకూడా స్ఫూర్తిదాయకం. అటువంటి మహనీయులమార్గదర్శకంలో నేటి విద్యార్థులంతా ముందుకు నడవాలని తెలిపారు. అనంతరం యుపిఎస్ దుర్గయ్యపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్రపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించిగెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక చేతుల మీదుగా అందజేశారు. ప్రథమ బహుమతి పవన్ ఏడవ తరగతి 500?, ద్వితీయ బహుమతి ఆకాష్ బిహారి ఎనిమిదవ తరగతి 300? , తృతీయ బహుమతి సంఘవి ఏడవ తరగతి 200? , చిత్రలేఖనంలో ప్రత్యేక బహుమతి నిశ్చిత ఆరతరగతి 100? రూపాయలు అందుకున్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పెన్నులు, క్రేయాన్సు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ దుర్గయ్య పల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

## ఆస్ట్రేలియా బయోటెక్ 2025 కాన్ఫరెన్స్ లో కీలకోపన్యాసం చేసే అవకాశం

**మంథని, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**
మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే ఆస్ట్రేలియా బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025లో కీలక ఉపన్యాసం చేసే అవకాశం లభించింది. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ ఆస్ట్రేలియా బయోటిక్, విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో జరగనున్న ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో భారత్ నుంచి ప్రసంగించే అవకాశం శ్రీధర్ బాబుకు మాత్రమే దక్కింది. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించనున్నారు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్గీచీ బుధవారం మంత్రి శ్రీధర్ బాబును ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గ నిర్దేశంలో గ్లోబల్



ఫార్మా, బయో టెక్నాలజీ మెడ్టెక్ ఆవిష్కరణ హబ్ గా తెలంగాణ ను తీర్చి దిద్దేందుకు మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఆస్ట్రేలియా - తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ ఆహ్వానం లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ సాధించిన పురోగతికి అంతర్జాతీయ స్థాయిలో దక్కిన గౌరవం దక్కిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఏడు అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్ ఒకటిగా నిలిచిందని ఈ జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ నగరం మనదేనని ఈ రంగంలో కొత్తగా రూ.63వేల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామన్నారు. మరిన్ని తీసుకొచ్చేందుకు ఈ వేదికను మరింత సమర్థవంతంగా వినియోగించుకుంటమని ఆస్ట్రేలియా తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రభుత్వ పిడిఎస్ బియ్యం పట్టివేత

**ముస్తాబాద్ :అక్టోబర్ 15 :**
( ప్రజా జ్యోతి ) ముస్తాబాద్ మండల కేంద్రంలోని బుధవారము ముస్తాబాద్ కి చెందిన విధూతి సాయిబాబా. తండ్రి దుర్గయ్య, వయస్సు: 25 సంలు బేడ బుడిగజంగం అనునతడు తన ఇంట్లో అక్రమంగా బియ్యం నిల్వ చేసాడని సమాచారం రావడం తో



పోలీసులు విధూతి సాయిబాబా ఇంట్లో తనిఖీ చేయగా 22 సంచులలో 9 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం సంచులు కనిపించినాయని.వెంటనే అతని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 15,ప్రజాజ్యోతి:**ఓ వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో కనుగొని బాధితుడికి సెల్ ఫోన్ ను బుధవారం అప్పగించారు.సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పురుమల్ల రాజేష్ అనే వ్యక్తి తన రెడ్మీ ఫోనును 22 నవంబర్ 2023లో బొమ్మకల్ గ్రామంలో వెళుతుండగా మార్గం మధ్యలో సెల్ ఫోనును పోగొట్టుకున్నాడు.అప్పుడు బాధితుడు రూరల్ పోలీస్ స్టేషన్ లో లోఫిర్యాదు చేశాడు,పోలీసుల సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ ను కనుగొని సీఐ ఏ నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడు రాజేష్ కు సెల్ ఫోన్ ను అప్పగించారు.ఫోనును రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సిఐ అభినందించారు.




# తెలంగాణ బంద్ కుబీసీ జేఏసి పిలుపు

## - బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్

**వేములవాడ, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):**రిజర్వేషన్లలో జరిగే అన్యాయాన్ని, బీసీలు పోరాడి సాధించిన రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన" స్టే"ను నిరసిస్తూ అక్టోబర్ 18నతెలంగాణ బంద్ కుబీసీ జేఏసి పిలుపు ఇచ్చినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా అఖిలపక్షం మద్దతుకు బీసీ జేఏసి విజ్ఞప్తి చేయగా, రాజకీయాలకు అతీతంగా బందుకు బీసీ జేఏసి పిలుపు ఇచ్చినట్లు తెలిపారు.16న కేబినెట్ భేటీలో అఖిలపక్షంతో "రిజర్వేషన్ల సాధన సమితి" పేరిట కమీటి ఏర్పాటుకు రాష్ట్రపతి, ప్రధానిని కలవడానికి నిర్ణయం గైకోనాలని అన్నారు.అఖిలపక్షంతో ప్రధాని, రాష్ట్రపతి కలవక, రాహుల్ గాంధీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్ పార్లమెంటులో మాట్లాడక బిల్లులు పెండింగ్లో, కోర్టు కేసు విచారణలో ఉండగా, జీవో 9తో నోటిఫికేషన్ జారీతో రిజర్వేషన్లు చిక్కుల్లో పడ్డట్లు తెలిపారు.తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు సాధించెంత వరకు 9 ఏండ్లు ఎన్నికలు జరపలేదని, తమిళనాడు తరహాలోనే చట్టబద్ధంగా రిజర్వేషన్లు సాధించి ఎన్నికలు జరపాలని అన్నారు.రాజ్యాంగబద్ధంగా కల్పిస్తామని, ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని, పార్టీపర రిజర్వేషన్లు ఇస్తామని, చివరకు బిల్లులు పెండింగ్లో ఉండగా, ప్రత్యేక జీవోతో బీసీలకు మోసం జరిగిందన్నారు.బీసీలతో బంతాట ఆడుకోవాలని, నవ్వులపాలు చెయ్యాలని, ఎగతాళి చెయ్యాలని చూస్తున్న బీసీ వ్యతిరేకులకు తగిన గుణపాఠం చెప్పి తీరుతామని స్పష్టం చేశారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సంజన

**మంథని, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**
ఈనెల 16,17 తేదీలలో సంగారెడ్డిలో జరిగే తెలంగాణ 69వ రాష్ట్రస్థాయి ఆటల పోటీల కబడ్డీ విభాగంలో పుట్ట సంజన ఎంపికైంది. మంథని మైనారిటీ పాఠశాలలో 7వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న పుట్ట సంజన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన అండర్ 14 బాలికల కబడ్డీ విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక అయింది. పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయిలో పాల్గొంటున్న సంజన ను ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి. శ్యామల, పిఈటి స్వర్ణలత, పాఠశాల సిబ్బంది అభినందించారు.



## బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు



**సుల్తానాబాద్ అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):** యువత సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్,మై భారత్ పెద్దపల్లి జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో బుధవారం బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు జరిగాయి. రెండు రోజుల పాటు జరిగే పోటీలను సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ టి రమేష్ ముఖ్యఅ తిధిగా హజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. వాలీబాల్ జిల్లా అధ్యక్షుడు ముస్త్యా%శీ% రవీందర్ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమిరి శెట్టి తిరుపతి భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ వెంకటేష్ సతీష్ అజ్జు సత్యం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీలో నిషా ముక్త్ భారత్



**చొప్పదండి, అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో నిషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని బుధవారం కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగోలి కార్యక్రమంలో భాగంగా మహిళలు ధూమపానం, మద్యపానం సేవించడం వలన కలిగే వ్యాధుల గూర్చి రంగోలి రూపంలో అవగాహన కల్పించారు.కమిషనర్ మాట్లాడుతూ ధూమపానం ద్వారా ఊపిరితిత్తులు చెడిపోయి శ్వాస సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రమాదకరమైన జబ్బులు వస్తాయని, వెంటనే అట్టి అలవాట్లు ఉన్నవారు మానుకొని ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీకీర్తన, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్, టి ఎం సి అనిత , స్త్రీనిది ఆర్ ఎం మదార్, స్త్రీనిది మేనేజర్ సాయి,మెప్మా ఆర్పీలు, ఓబిలు ,మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలను పరామర్శించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు

**కొనరావుపేట: అక్టోబర్.15(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొబ్బల చిన్న కాంతయ్య తల్లి అలాగే సుంకరి రమేష్ తల్లి మృతి చెందగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అతని వెంట సుద్దాల గ్రామ శాఖ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ గౌడ్ ఉప్పుల ఆంజనేయులు కోరవేణి రవి దాసు నరేష్ దావీద్ తదితరులు ఉన్నారు.



## 20 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 15,ప్రజాజ్యోతిః** ఈ నెల 20 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహించనున్నట్టు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు,గతంలో పనిచేసిన కొంతమంది పోలీస్ అధికారులు,సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో త్యాగం చేశారని వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొని ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారని కమీషనర్ పేర్కొన్నారు,పన్నెండు రోజుల పాటు కరీంనగర్ కమీషనరేటులోని పోలీసు హెడ్ క్వార్టర్స్ తో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ సంస్మరణ వారోత్సవాలలో పాల్గొని,శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ జీవితాలను అంకితం చేసిన అమరవీరులకు నివాళు లర్పించాలని ఆయన కోరారు.

## ఎల్లారెడ్డిపేటలో భవితా సెంటర్ కు శంకుస్థాపన

### ఏ ఏం సి ఛైర్మన్ షహరా బేగం

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రం లో వికలాంగుల మానసిక విద్యార్థులకు కొరకు భవితా సెంటర్ భవనానికి బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సెహరా బేగం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల తాసిల్దార్ సుజాత ,మండల అభివృద్ధి అధికారి సత్తయ్య, మండల విద్యాధికారి కృష్ణ హరి మండల వనరుల సిబ్బంది రోషిని, లావణ్య ,చంద్రయ్య ,శ్రీనివాసు, ప్రశాంత్ ,కాంగ్రెస్ కార్యకర్తలు శంకుస్థాపన చేశారు. దీని విలువ 8 లక్షలు మంజూరైనట్టు సద్ది లక్ష్మారెడ్డి తెలిపారు.



## రాష్టస్థాయి కబడ్డీ పోటీలకు ఐపీఎస్ పాఠశాల విద్యార్థి




**సుల్తానాబాద్,అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14 సంవత్సరాల బాలుర కబడ్డీ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎం అఖిల్ కుమార్ 16 నుండి 18 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినం దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగాశారీరకంగా ఆరోగ్యక రంగా దృఢంగా తయారవుతారని, రాష్ట్ర స్థాయిలోరాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని, క్రీడలనుప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్ ,మమత పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గం ఎన్నిక

**తంగళ్ళపల్లి అక్టోబర్ 15:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ (రి.నెం. 638/2017) కొత్త పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా దొంతుల ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు కంకణాల రాజేష్,ప్రధాన కార్యదర్శి యేనుగందుల శ్రీనివాస్,కోశాధికారి ప్రశాంత్,సహాయ కార్యదర్శి సంతోష్,సంస్కృతిక కార్యదర్శి ప్రశాంత్,కార్యనిర్వాహక కార్యదర్శి రమేష్,గౌరవ సలహాదారులు గా సిరిపాక ప్రణయ్ కుమార్,బర్ల బాలు, రంగు శ్యామ్, గోనెపల్లి పరశురాములు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు ప్రజలకు వారధులుగా పనిచేసే జర్నలిస్టుల సేవలు సమాజంలో అపారమైనవి. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐకమత్యంగా కృషి చేయాలి అని పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులను క్లబ్ సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మెతుకు శ్రీనివాస్, నాగుల క్రాంతి, బోనాల ప్రశాంత్, ఆకుల శ్రీనివాస్, బర్ల ఎస్పొల్, దాసరి పరుశురాములు, యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి బీరువా ,డ్రెస్సింగ్ టేబుల్ అందజేత



**తంగళ్ళపల్లి అక్టోబర్ 15:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన సూర ఎల్లయ్య, సూర రత్నవ్వ కుమార్తె సంతోష వివాహానికి తమ వంతు సహాయంగా బీరువాను అందజేసిన తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి,అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,డ్రెస్సింగ్ టేబుల్ ను అందచేశారు.

# రాజన్న ఆలయ అభివృద్దే ప్రధాన ఎజెండా

**-19న వేములవాడకు శృంగేరి పీఠాధిపతి రాక-పభుత్వ విప్ ఆది శ్రీనివాస్**





**వేములవాడ, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):** రాజన్న ఆలయ అభివృద్దే ప్రధాన ఎజెండా అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి, ఈ నెల 19 వ తేదీన శృంగేరి పీఠాధిపతి విదు శేఖర భారతి స్వామి వారి రాక సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై వేములవాడలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, వీటీఏడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ ఎం. హరిత, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు భక్తుల విశ్వాసాలు, అభిప్రాయాలు, పండితులు ఇతర ప్రముఖుల సలహాలు సూచనలు మేరకు చేపడుతున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల సహకారంతో పనులు ముందుకు సాగుతున్నాయని వివరించారు. మొదటి దశలో రూ. 76 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి, రూ. 35 కోట్లతో అన్నప్రసాద వితరణ శాల, రూ. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి విస్తరణ చేస్తామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ పనులపై ప్రతి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీకిస్తున్నామని తెలిపారు. ఈ నెల 19వ తేదీన శృంగేరి పీఠాధిపతి విదుశేఖర భారతి స్వామి రానున్నారని వెల్లడించారు. ఈ మేరకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించామని పేర్కొన్నారు. భక్తులకు రాజన్న ఆలయ ఆవరణలో ఎల్ ఈ డీ స్క్రీన్/ ప్రచారథంలో దర్శనం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, వీటీఏడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ ఎం హరిత, ఎస్పీ మహేష్ బి గితే, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ అభివృద్దే ప్రధాన ఎజెండా

**-అందరి సలహాలు, సూచనల మేరకు పనులు-19న వేములవాడకు శృంగేరి పీఠాధిపతి రాక**

**-వేములవాడ ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులపై సమీక్ష సమావేశం**

**-భక్తులకు రాజన్న ఆలయ ఆవరణలో ఎల్ ఈ డీ స్క్రీన్/ ప్రచారథంలో దర్శనం**

**-హాజరైన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, వీటీఏడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ ఎం. హరిత, ఎస్పీ మహేష్ బి గితే**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ – 15 (ప్రజా జ్యోతి ):**
రాజన్న ఆలయ అభివృద్దే ప్రధాన ఎజెండా అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి, ఈ నెల 19 వ తేదీన శృంగేరి పీఠాధిపతి విదు శేఖర భారతి స్వామి వారి రాక సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై వేములవాడలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, వీటీఏడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ ఎం. హరిత, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు భక్తుల విశ్వాసాలు, అభిప్రాయాలు, పండితులు ఇతర ప్రముఖుల సలహాలు సూచనలు మేరకు చేపడుతున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల సహకారంతో పనులు ముందుకు సాగుతున్నాయని వివరించారు. మొదటి దశలో రూ. 76 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి, రూ. 35 కోట్లతో అన్నప్రసాద వితరణ శాల, రూ. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి విస్తరణ చేస్తామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ పనులపై ప్రతి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీకిస్తున్నామని తెలిపారు. ఈ నెల 19వ తేదీన శృంగేరి పీఠాధిపతి విదుశేఖర భారతి స్వామి రానున్నారని వెల్లడించారు. ఈ మేరకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించామని పేర్కొన్నారు. భక్తులకు రాజన్న ఆలయ ఆవరణలో ఎల్ ఈ డీ స్క్రీన్/ ప్రచారథంలో దర్శనం కల్పిస్తామని చెప్పారు.

# వాటర్ క్యాన్లో తోక పురుగులు

**మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన మినరల్ వాటర్ ప్లాంట్ లుస్పందించిన ఫుడ్ ఇన్స్పెక్టర్**






**మానకొండూర్ అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):** మానకొండూరు మండలం చేంజర్ల గ్రామంలో శివ మినరల్ వాటర్ ప్లాంట్లో తోక పురుగులు కలకలం రేపిన విషయం విధితమే అనధికారికంగా వెలిసిన వాటర్ ప్లాంట్ల పై సోషల్ మీడియాలో వైరల్ అయినా కథనంపై స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం రోజున చెంజర్ల గ్రామంలోని శివ మినరల్ వాటర్ ప్లాంట్ పై ఆకస్మికంగా దాడులు నిర్వహించి స్టోరేజ్ చేసినా వాటర్ నిలువలను శాంపిల్ గా సేకరించి పరీక్షల నిమిత్తం పంపించామని రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి వెల్లడించారు.

# మండలంలో ప్రారంభమైన వరి కోతలు

**కొనుగోలు కేంద్రాలకు చేరుతున్న వరి ధాన్యం**

**సెంటర్ల వద్ద ఏర్పాట్లు ఊసే లేని వైనం**

**పచ్చివడ్లతో దళారులను ఆశ్రయిస్తున్న రైతులు**

**పెద్ద మొత్తంలో నష్టపోతున్న రైతున్నలు**





**చిగురుమామిడి అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):** మండలంలో వరి కోతలు ప్రారంభమై,కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం వచ్చిన కనీస ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతో చేతికి వచ్చిన దాన్యం దళారుల పాలవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చిగురుమామిడి మండలంలో గత పది రోజులుగా వరి కోతలు ప్రారంభమైనప్పటికీ అధికారులు ఎక్కడ కూడా కొనుగోలు సెంటర్ల పరిస్థితిపై సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడం,సెంటర్ల వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని పెద్ద ఎత్తున నష్టపోతు దళారులకు విక్రయిస్తున్నారు.ఆరుగాలం చెమటోడ్చి వరి పండించిన రైతన్న పంటను కోసి కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలుగా పోసి ఎదురు చూస్తున్నారు.సింగిల్ విండో, ఐకెపి,డీసీఎంఎస్ ల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ బి కే యం యు మండల అధ్యక్షులు విలాసాగరం అంజయ్య కోరారు.కొనుగోలు సెంటర్లను ప్రారంభించకపోవడంతో చిగురుమామిడి మండలం నుండి రైతులు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పచ్చివడ్లను తీసుకువెళ్లి విక్రయిస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు చెప్పారు.

## నైపుణ్య పాఠ్య పుస్తకాల వితరణ

**బీర్ పూర్, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):** బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు నైపుణ్యంకలిగేలా తోడ్పడేందుకు పుస్తకాలను బుధవారం పంపిణీ చేసిన తుంగూర్ గ్రామ యువకుడు జగిత్యాల బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నూర వినోద్. మండల విద్యాధికారి నాగభూషణం, మండల నాయకులు, ఉపాధ్యాయులు వినోద్ ను అభినందించారు.



## మంచినీటి సరఫరాను పరిశీలించిన

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

**సుల్తానాబాద్ అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):** మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు ను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. గత వారం రోజులుగా మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురు కావడంతో వాటిని అధిగమించి మానేరు వాగులో బావిని పరిశీలించిన అనంతరం బాగుపరచిన మోటార్లను బావిలోకి దింపి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మానేరు వాగు త్రాగునీరు యధావిధిగా సప్లై చేపట్టడంతో బుధవారం నల్లాల ద్వారా ఇంటింటికి సరఫరా అవుతున్న నీరును పరిశీలించారు. వాటర్ ట్యాంకులను బావి ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ స్వచ్ఛమైన తాగునీరు ను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని బ్లీచింగ్ పౌడర్ కల్పిన నీరును సరఫరా చేపడుతున్నామని తెలిపారు. ఇంటికి 45 నిమిషాల చొప్పున మీరును అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు కొళాయి ద్వారా వచ్చే నీళ్లను పొదుపుగా వినియోగించుకోవాలని త్రాగునీరు అవసరాలకు వాడుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఏవైనా ఎదురవుతే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట వాటర్ సప్లై సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు.



## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం సిడిపిఓ సౌందర్య



**కోనరావుపేట: అక్టోబర్.15(ప్రజా జ్యోతి):** తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని సీడీపీఓ సౌందర్య అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణమాసంకార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ ....అంగన్వాడికేంద్రాల్లోప్రభుత్వంఅందిస్తున్నపోషకాహారాన్నిగర్భవతులు, బాలింతలు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం వల్ల కలిగే లాభాల గురించి, ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించారు. చిన్నారులకు ఆరు నెలల పాటు తల్లిపాలు అందించాలని తర్వాత అనుబంధ పోషకాహారం, అంగన్వాడీలో అందించే పోషకాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. గర్భవతులు రక్తహీనత కు గురికాకుండా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలను వివరించారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, మూడేళ్లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శంకర్ రెడ్డి, డీ హబ్ కోఆర్డినేటర్ రోజా,దేవిక, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మదన్ లాల్, హెల్త్ సూపర్వైజర్లు మెర్సీ,సువర్ణ అంగన్వాడీ టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**200 యూనిట్ల పాడి గేదెలు ఇప్పటికే పంపిణీ చేశాము**

**కోనరావుపేట మండలం పల్లిమక్తలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ**

**హాజరైన కలెక్టర్ ఎం హరిత**



**కొనరావుపేట: అక్టోబర్.15(ప్రజాజ్యోతి):** రైతులు పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం పల్లిమక్తలో బుధవారం నిర్వహించారు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ ఎం. హరిత హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతులు వ్యవసాయంతోపాటుగా పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ పై 200 యూనిట్ల గేదెలను రైతులకు ఇటీవల పంపిణీ చేశామని గుర్తు చేశారు. పశు సంపదను కాపాడితే రైతుకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న రైతులకు పశువులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. మధ్య మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు పాడి పరిశ్రమ కింద ఉపాధి కల్పించేందుకు ఇటీవల ఆ శాఖ మంత్రిని కలిశామని వివరించారు. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని విప్ తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని విప్ తెలిపారు. సాగుకు అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసి, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగు నీరు అందించి పంటలను కాపాడమని గుర్తు చేశారు. ఈ ఏడాది రిజర్వాయర్ లో రెండు టీఎంసీల నీటిని నిలువ ఉంచామని, వచ్చే ఏడాది మూడు టీఎంసీల నీటిని నిలువ పెట్టనున్నామని పేర్కొన్నారు. కాలువలు పూర్తి చేసి కోనరావుపేట మండలంలోని దాదాపు 10 గ్రామాలకు సాగునీటిని అందించామని గుర్తు చేశారు. మల్కపేట కు రూ. 12 కోట్ల బిల్లులు చెల్లించామని తెలిపారు. రుద్రంగి కలికోట సూరమ్మ చెరువుకు రూ. 75 కోట్లు మంజూరు చేయగా, పనులు వేగంగా ముందుకు వెళ్తున్నాయని విప్ వెల్లడించారు. నాగారానికి రోడ్డు వేయించామని, పల్లిమక్తలో రూ. 1 కోటి 50 లక్షలతో రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. కోనరావుపేట మండల పరిధిలో పెంటి వాగు,మూలవాగు పై త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని తెలిపారు..కోనరావుపేట మండలం నుండి దేశ స్థాయిలో ఉన్నత పదవులు పొందిన వారి ఊరు కు సైతం రోడ్డు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. **కలెక్టర్ ఎం. హరిత** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ ఎం హరిత పేర్కొన్నారు. సందర్భంగా వ్యవసాయంతో పాటుగా రైతులు అనుబంధంగా పశువులను పెంచుకోవడంతో ఆర్థికంగా మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వపరంగా అర్హులైన రైతులకు పశువులు, కోళ్లు ఇతర జీవాలను ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గాలికుంటు వ్యాధి నివారణే లక్ష్యంగా ప్రభుత్వం టీకాలు పంపిణీ చేస్తుందని వెల్లడించారు. పశువుల పెంపకందారులు తమ గ్రామాల్లో పశువైద్యాధికారులు నిర్వహించే శిబిరాలకు జీవాలను తీసుకెళ్లి టీకాలు వేయించాలని సూచించారు. పశువులు ఉండే పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని దీంతో అవి ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు పశువుల పెంపకం దారులు ఏటా అందజేసే టీకాలను జీవాలకు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తహసీల్దార్ ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం

**వేములవాడ, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ వినియోగదారుల సంక్షేమ సంఘంనూతన కమిటీని బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు తోగరి కరుణాకర్ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడిసెప్రవీణ్, న్యాయ సలహాదారులుగా సీనియర్ న్యాయవాది బొడ్డు గంగరాజు, ఉపాధ్యక్షులుగా న్యాయవాది ముత్యం రాము గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపెల్లి వేణు, కోశాధికారిగా గున్నాల నరేష్, సంయుక్త కార్యదర్శిగా దూస రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా గద్దెపాక గౌరీశంకర్ లను నియమిస్తూ, సందర్భంగా నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు గుడిసె ప్రవీణ్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ఉన్న పలు సూపర్ మార్కెట్లు, మార్ట్ లు గడువు ముగిసిన సరుకులను విక్రయించకూడదని, నాణ్యమైన వస్తువులనే విక్రయించాలని తెలిపారు. పెట్రోల్ బంకులు వినియోగదారులకు ఉండాల్సిన సౌకర్యాలు, పెట్రోల్ పోయడంలో తక్కువ ప్రామాణికతతో పోయడం వల్ల వినియోగదారున్ని మోసం చేసినట్లే అవుతుందన్నారు. ఇతరత్రా వ్యాపార నిర్వాహకులు నకిలీ వస్తువులు విక్రాయించకుండా, నాణ్యమైన వస్తువులనే ప్రజలకు అమ్మాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు లేనివి విక్రయించినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా ఉద్యమం చేస్తామని తెలిపారు.



ఎవరైనా వస్త్ర వ్యాపారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆఫర్ లు, స్కీములు పెట్టి వినియోగదారులని మోసం చేసినట్లు మా దృష్టికి వస్తే తక్షణమే స్పందించి, తగిన శాఖ పరమైన చర్యలు తీసుకునే విధంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు. బంగారం విక్రయదారులు ధరలు పెరుగుతున్న తరుణంలో ఎప్పటి రేటు అప్పుడే నిర్ణయించి వినియోగదారునికి విక్రాయించాలనిసూచించారు. ఈకార్యక్రమంలోవినియోగదారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి రాజు, రాష్ట్ర కోశాధికారి నందగిరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం గ్రామ అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్



**జగిత్యాల రూరల్, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:** జగిత్యాల మండలం అంతర్గాం గ్రామంలో పన్నెండు లక్షలతో అంగన్వాడి భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి అలాగే అంతర్గాం గ్రామము లోని ప్రైమరీ స్కూల్ లో మాజీ రాష్ట్రపతి భారత రత్న అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న పాఠశాలలోపోషణమాసం,సీమంతం, అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొని మహిళల చేసిన న్యూట్రిషన్ పిండి వంటకాల స్టాల్ ను సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఈకార్యక్రమంలోజిల్లాసంక్షేమఅధికారిా.బోనగిరినరేష్,యంఆర్ఓ వరదరదన్,ఎంపీడీఓ రమాదేవి, యంఈఓ గంగాధర్,ఎంపీవో రవిబాబు, సీడీపీఓ మమత,ప్రిన్సిపాల్ మహిపాల్,డా.ప్రకాష్,టీఎన్జీఓ నాయకులు నాగేందర్ రెడ్డి, గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరిదాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు



**కొడిమ్యాల,అక్టోబర్ 15,(ప్రజాజ్యోతి):**మండలంలో ఖరీఫ్ వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,బుక్ కీపర్స్,కమిటీ సభ్యులకు బుధవారం సెర్ప్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.నిర్వాహకులకు మౌలిక వసతుల ఏర్పాటు,ధాన్యంలో నాణ్యత ప్రమాణాల గురించి ఈ సందర్భంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్,వ్యవసాయాధికారి జ్యోతి, ఏపియం మల్లేశం,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మల్లాపూర్ అక్టోబర్ 15,ప్రజాజ్యోతి:**



మండలంలోని కొత్త ధామ్ రాజ్ పల్లి గ్రామ శివారులో ఓ గుర్తు తెలియని మృతదేహం బుధవారం లభ్యమైంది. ఆర్మూర్ మండలం చేపూరి గ్రామానికి చెందిన జోరిగే గంగాధర్(35) అనే వ్యక్తి నిర్మల్లో ఫుడ్ వేర్ పెట్టి ఆర్థికంగా నష్టపోయాడు. ఈ నెల 8న ఇంట్లో నుండి ద్విచక్రవాహనం వేల్లిన అతను ఇంటికి తిరిగి రాలేదు. మృతుడు ఈ నెల 10న సోన్ బ్రిడ్జి వద్ద గోదావరిలో దుకాడు బుధవారం మృతదేహం కొత్తదామ్ రాజ్ పల్లి గోదావరి నది ప్రాంతంలో లభించింది. మృతుని భార్య జోరిగే మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.రాజు తెలిపారు.

## అభివృద్ధి పనులను నిమిత్తం మంత్రులను కలిసిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల అక్టోబర్ 15 ప్రజాజ్యోతి:** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బుధవారం సచివాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ పలు సమస్యలను పరిష్కారించాలని కోరారు.అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలసి నియోజకవర్గ అభివృద్ధి పనులను నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధుల మంజూరు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పనులు నిమిత్తం బుధవారం సచివాలయంలో మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రులు నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు అలాగే మొక్కజొన్న కొనుగోలు విషయమై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు కావున రైతులు ఎవరూ కూడా దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు.

# గర్భంలో నేరం..స్త్రీజీవానికి అడ్డుకట్ట!

### పుట్టక ముందే చంపొద్దు.. ఆ బిడ్డ అమ్మగా పుడితే సమాజానికి వరమవుతుంది!



**జగిత్యాల, అక్టోబర్15, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని డీఎంహెచ్వో కార్యాలయంలో 2025 అక్టోబర్15 బుదవారం రోజున సాయంత్రం నిర్వహించిన అడ్వైజరీ కమిటీ సమావేశంలో డీఎంహెచ్వో డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో చర్చల వేదికగా నిలిచింది. పిసిపిఎన్డీటి చట్టం (ప్రి-కాంసెప్షన్ అండ్ ప్రి నాటల్ డయాగ్నొస్టిక్ టెక్నిక్స్ ఆక్ట్) అమలు, అనుమతి లేకుండా నడుస్తున్న స్కానింగ్ సెంటర్లపై చర్యలు వంటి అంశాలపై విస్తృత చర్చ జరిపారు ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్న కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే లైసెన్స్ రద్దు చేసి, కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలోసామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం మాట్లాడుతూ, పిసిపిఎన్డీటి చట్టం అమలులో నిర్లక్ష్యం వలన స్త్రీ-పురుష నిష్పత్తి ప్రమాదకర స్థాయికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ చట్టం అమలై మూడు దశాబ్దాలు దాటినా ఇంకా కొందరు వైద్యులు అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి సమాజానికి ప్రమాదం కలిగిస్తున్నారు. లింగ గుర్తింపు నిషేధం ఉన్నప్పటికీ కొందరు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకుంటేనే స్త్రీజీవం రక్షించబడుతుంది" అని ఆయన అన్నారు.పిసిపిఎన్డీటి చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం లేదా లింగ ఆధారంగా గర్భస్రావం చేయించడం ఘోర నేరం. ఇలాంటి నేరాలకు మొదటి సారి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు పదివేల రూపాయల వరకు జరిమానా, తిరిగి నేరం చేసినట్లయితే ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు యాభై వేల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు. అలాగే స్కానింగ్ సెంటర్, వైద్యుడి లైసెన్స్ కూడా రద్దు చేయబడుతుంది అని అన్నారు.ఇక గర్భస్రావం ( మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రేగ్నన్సీ ఆక్ట్-యం టి పి ఆక్ట్ , 1971, సవరణ 2021) ప్రకారం, గర్భిణీ స్త్రీ ఆరోగ్యానికి ప్రమాదం ఉన్నప్పుడు, బిడ్డకు తీవ్రమైన లోపాలు ఉన్నప్పుడు లేదా అత్యాచారం, బాల్య వివాహం వంటి సందర్భాలలోనే గర్భస్రావానికి అనుమతి ఉంటుంది. ఆ కారణాలు లేకుండా గర్భస్రావం చేయించడం చట్టరీత్యా నేరం. అలాంటి అక్రమ గర్భస్రావం నిర్వహించిన వైద్యునికి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడవచ్చు అని అన్నారు.కమిటీ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీటీ రామకృష్ణారావు మాట్లాడుతూ, "పిల్లల పుట్టుకలో స్త్రీ, పురుషులు సమానంగా ఉండాలి. స్త్రీ జీవం చంపడం కేవలం చట్ట విరోధం కాదు, అది మానవత్వానికి మచ్చ" అని పేర్కొన్నారు. అలాగే, స్కానింగ్ కేంద్రాలు ప్రతినెలా తమ రికార్డులు సమర్పించకపోతే, లైసెన్స్ రద్దు చేయడంతో పాటు ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అరుణ, డాక్టర్ కరుణ, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ ప్రవీణ్, డిపిఆర్ఓ లక్ష్మణ్ కుమార్, కె భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.సమాజంలో స్త్రీజీవం పట్ల గౌరవం పెంపొందించడమే నిజమైన అభివృద్ధి. ప్రతి కుటుంబం, ప్రతి వైద్యుడు, ప్రతి పౌరుడు "పుట్టుక హక్కు దేవుడి వరం" అని గుర్తుంచుకొని స్త్రీగర్భ హత్యలకు వ్యతిరేకంగా అప్రతిహతంగా నిలవాలి. చట్టాలు రక్షణకు ఉంటే, మన నడవడి జీవన విలువలకు కంచె కావాలి.గుర్తుంచుకోండి.లింగ నిర్ధారణ నేరం! అనవసర గర్భస్రావం శిక్షార్హం!

**స్త్రీజీవం సమాజం భవిష్యత్తు!**

# నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించేలా ప్రణాళిక
- ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్-15:-

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో మద్దతు ధరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఓపెన్ చేయాలని, ఒకేసారి ధాన్యం భారీగా రాకుండా క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. మన కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి 24 గంటల లోగా రైస్ మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి వేగవంతంగా జరిగేలా పటిష్ట వ్యవస్థను పౌరసరఫరాల సంస్థ సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత రాకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో హార్వెస్టర్లతో వ్యవసాయ విస్తరణ అధికారులు సమావేశం నిర్వహించి వరి కోతల సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. నవంబర్ చివరి వరకు పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల పైగా మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేలా కార్యాచరణ ఉండాలని అన్నారు.నవంబర్ నెలలో ప్రతిరోజు మన పెద్దపల్లి జిల్లాలో 10 నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు కురిసే సమయంలో టార్ఫాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- అదనపు కలెక్టర్ డి.వేణు-డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి
-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ -15 :

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టల్స్ (ప్రభుత్వ, ప్రైవేట్) లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రామగుండం నగరంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**




రామగుండం,,( ప్రజా జ్యోతి) అక్టోబర్-15:-

నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖని లోని సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల అభివృద్ధి పనులు, గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక నిర్మాణ పనులు, రామగుండం మసీదు టర్నింగ్, రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైల్వే స్టేషన్ ఎదురుగా జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సమ్మక్క సారలమ్మ గద్దల అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి, ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్టిపిసి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జంక్షన్ అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. మసీదు టర్నింగ్ పాయింట్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అంతకుముందు రామగుండం మున్సిపల్ కార్యాలయంలో నగర అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల 8 లక్షల రూపాయల డీ.ఎం.ఎఫ్.టీ నిధుల ద్వారా నగరంలో 181 అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని, వీటికి సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరగా చేపట్టి పనులు గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎన్టిపిసి సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా 8 కోట్ల 55 లక్షల రూపాయలతో 31 అభివృద్ధి పనులు మంజూరు చేసామని, వీటిలో చాలావరకు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయని, అభివృద్ధి పనులకు నిధులు ఆటంకం లేనందున ఎక్కడ ఆలస్యం కాకుండా త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేలా అధికార యంత్రాంగం పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## సంఘ స్వామి యాదవ్ కు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి పీఠం





**వేములవాడ, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి పీఠం సంఘ స్వామి యాదవ్ కు అప్పగిస్తారని జోరుగా చర్చ నడుస్తోంది. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తిగా, క్షేత్ర స్థాయిలో బలమైన పట్టున్న నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ?బుధవారం సిరిసిల్లలో రాష్ట్ర పిసిసి పరిశీలకుడు చిట్ల సత్యనారాయణకు తన నామినేషన్ పత్రాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలసి అందించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లికి చెందిన సంఘ స్వామి యాదవ్ గతంలో ఎంపీటీసీగా ప్రజలకు విశేష సేవలు అందించారు. సామాన్య ప్రజలతో ఆయనకున్న అనుబంధం, స్థానిక సమస్యలను పరిష్కరించడంలో చూపిన నిబద్ధత ఆయన పట్ల పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో గౌరవాన్ని పెంచింది. ముఖ్యంగా, గత మున్సిపల్ ఎన్నికలు ఆయన రాజకీయ చతురతను నిరూపించింది. అత్యంత కఠిన పరిస్థితుల్లోనూ తన తల్లిని కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకైక కౌన్సిలర్‌గా గెలిపించడం ద్వారా స్వామి యాదవ్ తన పోరాట స్ఫూర్తిని, ఎన్నికల వ్యూహాన్ని చాటారు.?సంఘ స్వామి యాదవ్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు అత్యంత దగ్గరి అనుచరుడిగా గుర్తింపు వుంది. ఈ అనుబంధం పార్టీలో ఆయన బలాన్ని మరింత పెంచే విధంగా వుంది. ?జిల్లా అధ్యక్ష పీఠం కనుక దక్కితే, పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కష్టపడతానని సంఘ స్వామి యాదవ్ హామీ ఇస్తున్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కుటుంబంలో భాగంగా చూసి, వారిలో సోదర భావాన్ని పెంపొందించడమే తన ప్రథమ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు.?సమాజ సేవకుడిగా, మృదుస్వభావిగా పేరున్న సంఘ స్వామి యాదవ్ నాయకత్వం కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తుందని జిల్లా నేతలు, కార్యకర్తలు బలంగా విశ్వసిస్తున్నారు. బీసీ వర్గానికి చెందిన సమర్థవంతమైన నాయకుడికి అధ్యక్ష పీఠం అప్పగిస్తే, పార్టీకి కొత్త ఊపు వస్తుందని, అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకోవడంలో ఇది కీలకమవుతుందని వారు ఆకాంక్షిస్తున్నారు. కార్యకర్తలను కలుపుకుని పోయే గుణం, గెలుపు బాటలో నడిపించగల సమర్థత ఉన్న నేతగా సంఘ స్వామి యాదవ్ పేరు ఇప్పుడు జిల్లా కాంగ్రెస్ వర్గాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది.

## పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక

**-ఏఐసీసీ అబ్సర్వర్ మన్నె శ్రీనివాస్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):**కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన జిల్లా అధ్యక్ష నియామకం కొరకు వేములవాడ పట్టణంలో మహాలింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ నియోజకవర్గ, బ్లాక్ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. దీనికిముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్సర్వర్ మన్నె శ్రీనివాస్,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.అనంతరం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నొంచి, జిల్లా అధ్యక్ష ఎన్నికల అభిప్రాయ సేకరణ తీసుకున్నారు. ఈ సందర్భంగాశ్రీనివాస్ మన్నె శ్రీనివాస్ మాట్లాడుతూభారత దేశంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహులు గాంధీ,కేసీ వేణు గోపాల్ ఏఐసీసీ స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.కార్యకర్తల అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్ష ఎన్నిక ఉంటుందని, క్రు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమన్యాయం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త నాయకుని అందరి సలహాలు సూచనలు అభిప్రాయాలు తీసుకొని అధ్యక్ష ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.బ్లాక్ లెవెల్ సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయం సేకరించడం జరుగుతుందని, రాహుల్ గాంధీ నేతృత్వంలోనే భారత్ జోడు యాత్ర విజయవంతం అయ్యిందని, ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.



# ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్


**-148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించిన ఘనత ప్రభుత్వానిదే**

**-రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో అత్యదిక దిగుబడి**

**-దిగుబడి లోనే కాదు కొనుగోలులోను రికార్డే-ధాన్యం కొనుగోలుకు రూ.23 వేల కోట్లు**

**-రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ - 15 (ప్రజాజ్యోతి):**

ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సృష్టించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ 2025-26 లో ధాన్యం, ఇతర పంటల సేకరణ పై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి బుధవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, వ్యవసాయ శాఖా కార్యదర్శి సురేంద్ర మోహన్, రవాణాశాఖా కమిషనర్ రఘునందన్ రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పాల్గొనగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ ఎం హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేశంలోని 29 రాష్ట్రాలలో,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇంతటి దిగుబడి రాలేదని ఆయన వెల్లడించారు.వ్యవసాయం పట్ల రైతాంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోటే ఇంతటి ఉత్పత్తి సాధ్యపడిందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా చూడాలని సూచించారు.148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో వ్యవసాయ చరిత్రలోనే రికార్డ్ నమోదు చేసుకోవడమే కాకుండా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం కూడా కొత్తకొత్త రికార్డ్ అవుతుందని ఆయన చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విదంగా భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు ప్రక్రియ చెపట్టినందున విజయవంతం చేయడంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రూ. 22 నుంచి నుండి 23 వేల కోట్లను వెచ్చించి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.అందులో 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు,40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకాలు కొనుగోలు చేయనున్నట్టు ఆయన వెల్లడించారు.మొత్తం 66.8 లక్షల ఎకరాలలో ఉత్పత్తి అయిన ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,అందులో 4,259 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా,3,517 ఐ కే పి కేంద్రాల ద్వారా,ఇతర సంస్థల ద్వారా మరో 566 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఇంత పెద్ద ఎత్తున దిగుబడి రావడం అంతే పెద్ద ఎత్తున కొనుగోళ్లు చెపడుతున్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు సమన్వయం చేసుకొని చర్యలు చేపట్టాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు పూర్తి స్థాయిలో రవాణా వసతి ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కొనుగోలు చేసిన ధాన్యం తాలూకు వివరాలు నమోదు అయిన 48 గంటల వ్యవధిలో చెల్లింపులు ఉంటాయన్నారు.మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్ ను అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటికే కామారెడ్డి, నిజమాబాద్, మెదక్,సిద్దిపేట, నల్లగొండ జిల్లాలో 1205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరిక్షంచకుండా చర్యలు చేపట్టడంతో పాటు కొనుగోలుకు సంబంధించిన అన్ని పరికరాలు అమర్చు కోవాలని ఆయన ఆదేశించారు.గత అనుభవలను పరిగణనలోకి తీసుకుని వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి 48 నుండి 72 గంటల వ్యవధిలో రైతులకు నగదు చెల్లింపులకు వీలుగా తూకం నుండి డేటా ఎంట్రీ వరకు సమయపాలన పాటించాలన్నారు.వాతావరణం మార్పులు,వర్ష సూచనలను పౌర సరఫరాల అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షం వస్తే ధాన్యం పాడవకుండా ఉండేందుకు గాను టార్పలిన్ లను ఏర్పాటు చేయాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో తనతో పాటు పౌర సరఫరాల శాఖా కమిషనర్ ను సంప్రదించాలన్నారు.24 గంటలు తాను అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తితే 1800-425-00333/1967 హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు జిల్లా కేంద్రం నుండి కొనుగోలు కేంద్రాల వరకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా ఎన్నో సవాళ్ళను ఎదురు కుంటేనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేశామన్నారు.ప్రస్తుత వానాకాలంలో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి వచ్చిన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ,వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలోపర్యటిస్తూప్రత్యేకదృష్టితో సారించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ ఓ చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కడుపునొప్పి భరించలేక వ్యవసాయ కూలీ ఆత్మహత్య

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ లో బుధవారం సాయంత్రం కడుపునొప్పి భరించలేక వ్యవసాయ కూలీ చాట్ల శంకరయ్య(53) తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు కుటుంబీకులు తెలిపారు.

అతని భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు నర్సింలు, సురేందర్ ఒక కూతురు శిరీష తల్లి లక్ష్మి ఉన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 48 నుంచి 72 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ము, బోనస్ జమ
- 8342 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- ప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ 15:** స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానాకాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాల సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. గతంలో దురదృష్టవశాత్తు కొనుగోలు కేంద్రం వద్ద ఒక రైతు మరణించారని అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల ఆసక్తి దృష్ట్యా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో అవసరమైతే మిల్లర్లకు కొంత మినహాయింపు ఇవ్వాలని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు, బోనస్ 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన పంట కొనుగోలు కంటే అదనంగా, పంజాబ్ ,హర్యానా వంటి రాష్ట్రాలకు దీటుగా తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. దాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. 2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కొనుగోలు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల (40 లక్షల సన్న రకం, 40 లక్షల దొడ్డు రకం రకం) ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని , సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి రికవరీ

**రామడుగు,అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన బొమ్మరవేణి తిరుపతి,అలాగే వెదిర గ్రామానికి చెందిన కోడూరి మారుతి,దేశరాజు పల్లి గ్రామానికి చెందిన మహేష్ లు ఇటీవల తమ ఫోన్ లను పోగొట్టుకోగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా సాంకేతిక పద్ధతులు ఉపయోగించి



ఫోన్లను ట్రేస్ చేసి రికవరీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్సై రాజు బాధితులకు సెల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పౌరులు తమ ఫోన్లు పోగొట్టినప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి మనోజ్

**మంథని, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** ఈనెల 16 నుంచి 18 వరకు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లో జరిగే తెలంగాణ 69వ రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర (మంథని) లో 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న ఏర మనోజ్ కుమార్ ఎంపికయ్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన అండర్ 17 బాలుర వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మనోజ్ కుమార్ ఎంపికై అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ తెలియజేశారు. మనోజ్ రాష్ట్ర స్థాయిలో పాల్గొంటున్న సందర్భంగా పాఠశాల పిడి ఏ. మాధురి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.



# ఆయిల్ మరియు చక్కెర వాడకాన్ని తగ్గించండి

**జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి ):** ర సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం పురస్కరించుకొని, సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే నినాదంతో లక్ష్మీరాజం బుధవారం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారంపై పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఆయిల్ మరియు షుగర్ వాడకాన్ని తగ్గించాలని, మంచి పోషణ ఆహారం కలిగిన పాలు, పండ్లు ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. గర్భిణీలో బాలింతలు యుక్త వయసులో ఉన్న బాలికలు ప్రతిరోజు తప్పనిసరిగా ఆకుకూరలను విధిగా వాడాలని సూచించారు. అలాగే ప్రతిరోజు పాలు ఎగ్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను, శిశువు ఎదుగుదల లో మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్ దివ్య, డి సి పి ఓకవిత, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి ఆయాలు, గర్భిణీలు,బాలింతలు తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ అభివృద్ధిలో కాంక్రీటు సిమెంటు వినియోగించవద్దు

**ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ కు బీఆర్ఎస్ నేతల వినతి**

**వేములవాడ, అక్టోబర్ 15, (ప్రజాజ్యోతి):** వేములవాడ రాజన్న సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధిలో సిమెంటు, కాంక్రీటు కట్టడాలు తావులేకుండా, రాతి కట్టడంలో మాత్రమే వినియోగించాలని వేములవాడ టిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం దేవాదాయ ప్రిన్సిపాల్ సెక్రెటరి శైలజ రామయ్యర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే రాజన్న క్షేత్రంలో కృష్ణ శిలాలు, నల్ల రాతి కట్టడాలు వాడాలని ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని, భక్తి భావం పెంపొందుతుందన్నారు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ గారు మీడియాలో ఇటీవల మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లు సిమెంటు, కాంక్రీట్ తో కూడిన కట్టడాలు నిర్మిస్తామని అంటున్నారని, దీనివల్ల ఆలయ ప్రాశస్త్యం చరిత్ర దెబ్బ తినడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారవుతారని, ఆలయంలో మాత్రం రాతి కట్టడాలు నిర్మించాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు ఉన్నారు.



# పట్టుదలతో విజయం సాధించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 15( ప్రజాజ్యోతి):** బాలికలు సానుభూతితో కాకుండా పట్టుదలతో చదివి ప్రతిభ, నైపుణ్యంతో విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని అన్నారు. బాలికలు వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి ధైర్యంగా ముందడుగు వేయాలని తెలిపారు. అమ్మాయిలు అనే సానుభూతి పొందరాదని, మగవారితో సమానంగా వివిధ పోటీల్లో నెగ్గాలని సూచించారు. ఏది సాధించాలన్నా విద్యతో ముడిపడి ఉందని, అందువల్ల కష్టపడి ఇష్టంతో చదవాలని అన్నారు. బాలికల అందం వారి నైపుణ్యం, తెలివితేటలు, ధైర్య సాహసాల్లో ఉంటుందని తెలిపారు. అందువల్లే వినూత్నంగా బాలిక దినోత్సవం సందర్భంగా "మిస్ కరీంనగర్" పోటీలు నిర్వహించామని, ఈ పోటీలకు నైపుణ్యం, తెలివితేటలు ప్రామాణికంగా తీసుకున్నామని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జిల్లా యంత్రాంగం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నిరంతరం పర్యవేక్షించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన బాలికలకు "మిస్ కరీంనగర్" పోటీలు నిర్వహించారు. పాల్గొన్న వారిలో రన్నర్, విన్నర్ ను ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా అవార్డు పంపిణీ చేశారు. పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం చేశారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా ఆలపించిన "ఓ చిన్ని పిచ్చుక.. చిన్నారి పిచ్చుక" వీడియో పాటలి నుఈసందర్భంగాఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం నూతన మండల కమిటీ ఎంపిక

**మంథని మండల అధ్యక్షునిగా చింతకింది శంకర్**

**మంథని, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షునిగా చింతకింది శంకర్ ఎన్నికయ్యారు. భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) శ్రీ గౌతమి తాపీ మేస్త్రీల సంఘం కార్యాలయంలో రాం నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి హాజరై నూతన మండల కమిటీని బుధవారం నియమించారు. మంథని మండల ఆధ్యక్షుని గా చింతకింది శంకర్, ఉపాధ్యక్షుని గా కాల్వ కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా జక్కుల ధర్మేందర్, సహాయ కార్యదర్శి గా మాడం సుదర్శన్, కోశాధికారి గా తాటి శేఖర్, కార్యవర్గ సభ్యులు గా మెరుగు రమేష్, ప్రయాకరరావు శ్రీనివాస్, పర్షవేన రమేష్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం నుంచి ఎస్ కే షరీఫ్, ఇటిక్యాల సుధాకర్, శంకర్, నాయకులు కనుకుంట్ల బాపు, మేదరి వెంకన్న, కార్మికులు పాల్గొన్నారు.



# క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్, కేసుల పరిష్కార శాతం పెంపు

**పాత/దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యు ఐ పిటి) కేసుల త్వరతగతిగన పరిష్కారించాలి**

**నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ 15:** సెప్టెంబర్ నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం రోజున కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజిన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, సైబర్ క్రైమ్, సూసైడ్, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్, కేసుల పరిష్కార శాతం పెంచాలి, పాత/దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యు ఐ పి టి) కేసుల త్వరతగతిగన పరిష్కారించాలి. కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాలి. ఎస్సీ ,ఎస్టీ కేసు లలో, పోక్సో కేసు లలో బాధితులకు కంపన్సేషన్ త్వరగా అందేలా చూడాలి. కన్విక్షన్ శాతాన్ని పెంచాలి.మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. మహిళలు, బాలికల, మైనర్ బాలుర మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలి, మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాపర్టీ నేరాల ప్రత్యేక దృష్టి సారించి నేరాల నియంత్రణ కు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. నిందితుల పట్టుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి టీమ్స్ ఏర్పాటు చేయాలి.ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధగంట సమయం ప్రధాన చౌరస్తా, గ్రామాల వారిగా రోడ్ పై విషబుల్ గా ఉండాలి. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేయడం వలన మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ ప్రసెన్స్ కనిపిస్తుంది. మీ గుర్తింపు, పోలీస్ శాఖ కీర్తి పెరుగుతుంది. ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నది అనే నమ్మకం, భరోసా కలుగుతుంది. రోడ్డు ప్రమాదలలో ఎక్కువ శాతం యువత చనిపోవడం జరుగుతుంది. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయాలి. రోడ్ సేఫ్టీ వాలింటర్స్ ను తయారు చేయాలి అని ఆదేశించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు. సమస్యలకు తక్షణ పరిష్కారం కోసం బాధితులకు సకాలంలో సహాయం అందేలా చూడాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి, డ్రగ్స్ వంటి నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సీసీ పిఎస్ ఏసీపీ రంగా రెడ్డి, సిసియస్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై అవగాహన తప్పనిసరిఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్




**రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి అక్టోబర్ -15 (ప్రజా జ్యోతి):** సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. సీపీఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ఈ నెల 13 వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం అన్ని శాఖల ఉన్నతాధికారులు, సిబ్బందికి కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్వయంగా సీపీఆర్ చేసి చూపించగా, ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడంజరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయిన పుడు వారికి సీపీఆర్ చేసినట్లయితేప్రమాదం నుంచి కాపాడగలుగుతామన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని, సీపీఆర్ ట్రైనిం గ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలని పేర్కొన్నా రు. కార్డియాక్ అరెస్టు అయిన వారి వివరాలు 108 అంబు లెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని తెలిపారు. పలువురు ఉద్యోగులతో సీపీఆర్ విధానాన్ని తెలుసుకున్నారు. పలువురు ఉద్యోగుల అనుమానాలు నివృత్తి చేశారు.సీపీఆర్ అనేది సడన్ కార్డియాక్ అరెస్టు, స్పందనలో కీలకమైనదని, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, మెదడు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవిస్తుందని తెలిపారు అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత,వైద్యులు, జిల్లా అధికారులు, ఇతర శాఖల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా ఉంటుంది

**ఏఐసీసీ అబ్జర్వర్ మన్నే శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన జిల్లా అధ్యక్ష నియామకం కొరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో మీడియా సమావేశం. నిర్వహించారు ఈ సందర్భంగా అబ్జర్వర్ మన్నే శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహులు గాంధీ,కేసీ వేణు గోపాల్ ఏఐసీసీ స్థాయిలో పర్యవేక్షిస్తున్నారనికార్యకర్తల అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్ష ఎన్నిక ఉంటుందని హామీ ఇచ్చాడుప్రతి ఒక్క కార్యకర్తతో మాట్లాడి వారి నుండి అభిప్రాయం స్వీకరించడం జరుగుతుందని తెలియజేశాడు సంఘటన్ సృజన్ అభియాన్ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా బలపరుస్తామని చెప్పారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త నాయకుని అందరి సలహాలు సూచనలు అభిప్రాయాలు తీసుకొని అధ్యక్ష ఎంపిక చేయడం జరుగుతుందని బ్లాక్ లెవెల్ సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయం సేకరణ ద్వారా జరుగుతుందని చెప్పారు రాహుల్ గాంధీ నేతృత్వంలోనే భారత్ జోడు యాత్ర విజయవంతం అయ్యిందని ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

**జనగామ (కొడకండ్ల) అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :** సిపిఆర్ పై మండల వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక టీజిఆర్ఎస్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండెపోటుకు గురైన వ్యక్తిని సిపిఆర్ ద్వారా ఎలా రక్షించాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ నరసింహారావు, ఎంపీడీవో శేషాద్రి సూరి, టి జి ఆర్ ఎస్ ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్, వైద్య సిబ్బంది, జి పి సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటల నమోదు మార్పులు ఈనెల 25లోపు చేపించుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి శైలజ**

**వెంకటాపూర్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండల రైతు సోదరులు 2025 - 26 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్ కుసంబంధించిన పంటల నమోదు వివరాలను సంబంధిత క్లస్టర్ ఏఈఓలు రైతుల వివరాలను నమోదు చేయడం జరిగిందని వెంకటాపూర్ మండల వ్యవసాయ అధికారి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల యొక్క వివరాలను ఆయా విలేజ్ గ్రూపులలో, గ్రామ పంచాయతీలలో ప్రదర్శించడం జరుగుతుందని,ఒకవేళ ఎవరైనా రైతులు వారి యొక్క పంట వివరాలు తప్పుగా నమోదు అయినచో ఈనెల 25 తేదీలోపు సంబంధిత క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. రైతుల పంట నమోదు వివరాలు సరిగా లేనిచో వరి ధాన్యం అమ్మే సమయంలో, పత్తిపంట అమ్మే సమయంలో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందని,అలా ఇబ్బంది పడకుండా ఏమైనా మార్పులు చేర్పులు ఉన్నచో ఏఈఓలను కలిసి మార్పులు చేర్పులు చేపించుకోవాలని కోరారు.


## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి పంట కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు-కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
- సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధ్రువీకరించాలి
- ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- వానాకాలం 2025 ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ -15:** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు గల వరి పంటను మాత్రమే కొనుగోలు చేయాలని, ఎవరి దగ్గర నుంచి ఎటువంటి ఒత్తిడి వచ్చిన నాణ్యతలేని పంట కొనుగోలు చేయవద్దని అదనపు కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు సూచించారు.ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి కావాలని అన్నారు. కోనుగోలు చేసిన పంటకు చెల్లింపులు రైతులకు 48 నుంచి 72 గంటల వ్యవధిలో గంటల్లో జరరుగుతాయని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు.. మొదలకు సామాగ్రి అందుబాటులో ఉందో లేదో పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. వాతావరణ శాఖ సూచనలు గమనించాలని, ఈ అంశాన్ని రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ ప్రకారం సన్న వడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు సంచులకు రెడ్ ట్యాగ్, దొడ్డు వడ్ల సంచులకు గ్రీన్ కలర్ ట్యాగ్ వేయాలని అన్నారు. వరి కోతల ప్రకారం అవసరమైన కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కోతలు జరుగుతున్న నేపథ్యంలో హార్వెస్టర్లతో కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని లేనిపక్షంలో రవాణా కాంట్రాక్టర్లకు కోత విధించడం జరుగుతుందని , ఈ అంశాన్ని స్పష్టంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ రవాణా శాఖ అధికారి ఆదేశించారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన గన్నీ బ్యాగులను నాణ్యత తీసుకునే ముందే పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వరి పంట కొనుగోలు సమయంలో వరి రకం (సన్న, దొడ్డు), తేమ శాతం, శుభ్రం చేశారా వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు. వరి పంట నాణ్యత ప్రమాణాలు మనం రిజిస్టర్ లో స్పష్టంగా రాసుకోవాలని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి, లోపాలు ఏవైనా ఉంటే సవరించు కొని సమాధానం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, అగ్రికల్చర్ ఏ.ఓ.లు, అధికారులు పాల్గొన్నారు.

## దొంతి కాంతమ్మ నివాళులర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** నర్సంపేట శాసనసభ్యులుదొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు దొంతి కాంతమ్మ గత 12 రోజుల క్రితం స్వర్గస్తులైనందున నేడు హనుమకొండలోని పిజిఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన పెద్దకర్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ని వారి సోదరులను ముఖ్యమంత్రివర్యులు పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం శాసనసభ్యులు దొంతి మరియు సోదరులతో కలిసి సహపక్త భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,దానసరి అనసూయ సీతక్క,పున్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ సలహాలు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి,కోమటిరెడ్డివెంకటరెడ్డి,వివేక్ వెంకటస్వామి,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, ఎంపీ బలరాం నాయక్ ,కడియం కావ్య,ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కడియం శ్రీహరి,కె ఆర్ నాగరాజు,మేయర్ గుండు సుధారాణి,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి,ప్రముఖ న్యాయవాది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.